**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13.01.2018.**

# కోడి పందేల నిర్వహణపై ప్రత్యేక అదనపు పోలీసు బృందాలతో నిఘా

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేల నిర్వహణపై న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి గారి ఆదేశాలను మరియు రాష్ట్ర చీఫ్ శక్రటరీ గారి ఆదేశాలను పరిగణలోకి తీసుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో కోడి పందేలపై స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేకంగా అదనపు పోలీసు బృందాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమైన మరియు కోడి పందేలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో వీడియో కెమేరాలు మరియు బాడీ కెమేరాలతో పోలీసు సిబ్బంది మరియు అధికారులు పర్యవేక్షిస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు.

న్యాయస్థానాలు ఇచ్చిన మార్గదర్శకాలు మరియు చట్టాన్ని ఉల్లంఘించి కోడి పందేలు నిర్వహించే వారిపై, కోళ్ళకు కత్తులు కట్టి పట్టుబడిన వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

కావున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్‌కు భంగం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని తెలియజేస్తూ, శాంతి భద్రతలు కాపాడంలో నగర ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరుతున్నాము.

**జాయింట్ పోలీస్ కమీషనర్**
**విజయవాడ నగరం.**